| | | | |
|---|---|---|---|
| Published Date: | 19 Sep 2025 | Publication: | Eenadu (Telugu) [Hyderabad] |
| Journalist: | Bureau | Page No: | 14 |
| Circulation: | 252,000 | | |


# రేపటి విజేతలపై పెట్టుబడికి

టాటా మ్యూచువల్ ఫండ్ కొత్తగా టాటా నిఫ్టీ నెక్ట్స్ 50 ఇండెక్స్ ఫండ్ అనే పథకాన్ని తీసుకొచ్చింది. నిఫ్టీ నెక్ట్స్ 50 షేర్లలో పెట్టుబడి పెట్టడం ఈ పథకం ప్రధాన వ్యూహం. సాధారణంగా నిఫ్టీ నెక్ట్స్ 50 షేర్ల నుంచే బ్లూచిప్ కంపెనీలు ఆవిర్భవిస్తాయి. ఇవి కొంతకాలానికి నిఫ్టీ 50 ఇండెక్స్‌లో స్థానం సంపాదిస్తాయి. ఇలాంటి కంపెనీలను ముందుగానే గుర్తించి, మదుపు చేయడం ద్వారా అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది. నిఫ్టీ 100లో నిఫ్టీ 50 తర్వాత, నిఫ్టీ నెక్ట్స్ 50 కంపెనీలు ఉంటాయి. ఇందులో విద్యుత్తు, మూలధన వస్తువులు, వినియోగదార్ల సేవలు, ఆరోగ్యం, ఎఫ్ఎంసీజీ, స్థిరాస్తి, స్పెషాలిటీ కెమికల్స్.. తదితర పలు రంగాలకు చెందిన కంపెనీలు ఉన్నాయి. ఇక్రా-ఎంఎఫ్ఐ నివేదిక ప్రకారం పదేళ్లలో నిఫ్టీ నెక్ట్స్ 50 టీఆర్ఐ సూచీ రోలింగ్ రిటర్న్స్ 15.94 శాతం ఉండటం గమనార్హం. అదే సమయంలో నిఫ్టీ 50 టీఆర్ఐ సూచీ 14.09 శాతం లాభాలు ఇచ్చింది. ఈ ఫండ్ ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 26. కనీస పెట్టుబడి రూ.5,000. ఫండ్ మేనేజర్లు.. నితిన్ శర్మ, రాకేష్ ప్రజాపతి.